క్లుప్తంగా

నియామకం


శారద

ఖమ్మం మామిళ్లగూడెం: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా ఉప్పల శారద నియమితుల య్యారు. గురువారం ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెనుపలువురు అభినందించారు.

చిరంజీవి యువత జిల్లా అధ్యక్షుడిగా వీరేష్


వీరేష్‌ను అభినందిస్తున్న స్వామినాయుడు

ఖమ్మంగాంధీచౌక్: సినీ నటుడు చిరంజీవి అభిమానుల సంఘం యువత విభాగం జిల్లా అధ్యక్షుడిగా గుండాల వీరేష్‌గౌడ్ నియమితయ్యారు. అఖిల భారత చిరంజీవి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు రవణం స్వామినాయుడు జన్మదిన వేడుకల సందర్భంగా హైదరాబాద్‌లో ఈ నియామకాన్ని రాష్ట్ర అధ్యక్షుడు వేల్పుల వెంకటేష్ ప్రకటించారు. ఈ సందర్భంగా వీరేష్‌ను రుద్రగాని ఉపేందర్, సాదిక్‌అలీ, అంకిత మహేందర్, గంగిశెట్టి శ్రీనివాస్, ఉపేందర్ చౌదరి, కొప్పురావూరి సుమంత్, సోమా నరేష్ తదితరులు అభినందించారు.

22వ డివిజన్‌లో ఓటర్ల జాబితా పరిశీలన


ఓటర్ల జాబితాను పరిశీలిస్తున్న నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని 22వ డివిజన్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యాన ఓటర్ల లిస్టును పరిశీలన చేశారు. గురువారం డివిజన్‌లోని కొత్త ఓటర్ల నమోదు, జాబితాలోని పేర్లను బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, కార్పొరేటర్ పల్లా రోజ్‌లీనా, స్థానిక నేతలు ప్రతి ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో 255 బూత్ కన్వీనర్ షేక్ సిద్దా సాహెబ్, బీఎల్‌ఓ విజయలక్ష్మి, పార్టీ ప్రచార కార్యదర్శి షేక్ షకీనా తదితరులు పాల్గొన్నారు.

ఒంటిపూట బడులు నిర్వహించాలి


మాట్లాడుతున్న గుడిపూడి శ్రీనివాసరావు

కామేపల్లి(కారేపల్లి): ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు ఒంటిపూట బడులు నిర్వహించాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, పిట్టల రాములు అన్నారు. గురువారం మండల పరిధిలోని గరిడేపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోట్ల నాగేశ్వరరావు, ఎస్.వెంకటేశ్వర్లు, నాగిరెడ్డి, దునక వెంకటేశ్వర్లు, టి.వెంకన్న, బి.జయ, డి.మాలిక పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఆదిపురుష్
వినోద	ఆదిపురుష్
సాయిరాం	ఆదిపురుష్
ఆదిత్య	ఆదిపురుష్
శ్రీనివాస	ఆదిపురుష్
సుందర్	ఆదిపురుష్

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	50	బచ్చలికూర	2
వంకాయ	36		10
బెండకాయ	30	పాలకూర	3
పచ్చిమిర్చి	80		10
కాకర	56	చుక్కకూర	2
సొరకాయ	20		10
బీర	46	తోటకూర	2
దొండ	28		10
పొట్లకాయ	40	గోంగూర	2
చిక్కుడు	80		10
గోరుచిక్కుడు	46	మెంతికూర	5
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	18	కొత్తిమీర	1
ఆలుగడ్డ	20		15
చామగడ్డ	46	పుదీన	1
క్యారెట్	56		15
క్యాప్సికం	60	-ఖమ్మం వ్యవసాయం	

తెలంగాణ వచ్చాకే జీపీలకు మహర్దశ


కూసుమంచి: శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి

కూసుమంచి/నేలకొండపల్లి/ఖమ్మంరూరల్: పల్లెలే ప్రగతికి పట్టుగొమ్మలని, తెలంగాణ ప్రభుత్వం వచ్చాకే గ్రామ పంచాయతీలకు మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలాల్లోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కూసుమంచి మండలంలోని పోచారం గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, నేలకొండపల్లి మండలం నాచేపల్లి గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి, బారుగూడెం, గొల్లగూడెం, పొన్నేకల్‌లలో పంచాయతీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. అలాగే నేలకొండపల్లి మండలం చెరువుమాధారంలో రూ.10లక్షలతో ఎస్సీ శ్మశాన వాటిక ప్రహరీ గోడ నిర్మాణానికి, గువ్వలగూడెం, నాచేపల్లి గ్రామాల్లో రూ.20లక్షల చొప్పున నిర్మించనున్న ఆరోగ్య ఉపకేంద్రాలకు శంకుస్థాపన చేశాక ఇటీవల పైనంపల్లిలో మృతి చెందని గురుస్వామి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10వేలు ఆర్థిక సాయమందించారు. ఈ కార్యక్రమాల్లో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీలు బెల్లం ఉమ, బానోత్ శ్రీనివాస్‌నాయక్, వజ్జా రమ్య, జెడ్పీటీసీ ఎ.వరప్రసాద్, ఎంపీడీఓలు కె.జమలారెడ్డి, అశోక్, కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ చైర్మన్లు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

‘పల్లె ప్రగతి’తో పచ్చగా పల్లెలు..


ముచ్చర్ల ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే హరిప్రియ

కామేపల్లి(కారేపల్లి): బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది పచ్చగా మారాయని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ తెలిపారు. మండలంలోని ముచ్చర్లలో తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా గురువారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పల్లె ప్రగతి కార్యక్రమం అమలులో మల్టీపర్సస్ వర్కర్ల కృషి ఎనలేదన్నారు. అనంతరం ఉత్తమ సర్పంచ్‌గా ఇటీవల అవార్డు పొందిన సర్పంచ్ జాటోత్ జాయ్‌లూసీనుఎమ్మెల్యే సన్మానించారు. అలాగే, మండలంలోని రామకృష్ణాపురం, జగన్నాథతండా, రుక్కితండాల్లో నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన చేసి స్థలదాతలను సన్మానించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ బానోత్ సునీత, తహసీల్దార్ కోట రవికుమార్, ఎంపీడీఓ విజయ్‌భాస్కర్‌రెడ్డి, ఎంపీఓ జీ.వీ.సత్యనారాయణ, సర్పంచ్‌లు జర్పుల రామారావు, అజ్మీర శౌరీ, లాకావత్ బీమా, సొసైటీ చైర్మన్ తీర్థాల చిదంబరరావు, ఐటీడీఏ ఏఈ మూర్తితో పాటు రవికుమార్, అజ్మీరా లక్ష్మణ్, అంతోటి అచ్చయ్య, పార్వతి, రవి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు..

ఊరూరా ‘పల్లె ప్రగతి’ ఉత్సవాలు

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆయా గ్రామ పంచాయతీల్లో గురువారం పల్లె ప్రగతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. బతుకమ్మలను పేర్చి ఆడిపాడారు. తొలుత ర్యాలీ నిర్వహించాక ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉత్తమ మల్టీపర్పస్ వర్కర్లను సన్మానించి ప్రశంసా పత్రాలు అందించారు. తొమ్మిదేళ్ల ప్రభుత్వ పాలనలో పల్లెలు సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. కాగా, కొక్కిరేణిలో జరిగిన కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు సైపుద్దిన్ పంచాయతీ వర్కర్లకు రూ.6,500 వితరణగా అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్


రఘునాథపాలెం: కొర్లబోడుతండాలో ప్రజా ప్రతినిధులను సన్మానించిన మంత్రి, కలెక్టర్, పీఓ తదితరులు


తిరుమలాయపాలెం: సుబ్లేడులో ప్రశంసా పత్రాలతో పారిశుద్ధ్య కార్మికులు


రఘునాథపాలెం: చింతగుర్తిలో జెండాకు వందనం చేస్తున్న సర్పంచ్ మెంటం రామారావు తదితరులు


కూసుమంచి: గోరీలపాడుతండాలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం


నేలకొండపల్లి: కొత్తకొత్తూరులో పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానిస్తున్న సర్పంచ్ రాధాకృష్ణ


ఖమ్మంరూరల్: గూడురుపాడు పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న అధికారులు

ఉత్సవాలకు తరలిన సర్పంచ్‌లు..


ఉత్సవాలకు వెళ్తున్న సర్పంచ్‌లు, ఇన్‌చార్జ్ డీపీఓ తదితరులు

ఖమ్మం సహకారనగర్: పల్లెప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం సాయంత్రం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఉత్సవాలకు జిల్లాలోని ఉత్తమ పంచాయతీల సర్పంచ్‌లు జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జ్ డీపీఓ వీవీ అప్పారావు ఆధ్వర్యాన తరలివెళ్లారు. జిల్లాలోని రవీంద్రభారతిలో జరిగిన కార్యక్రమంలో పంచాయతీరాజ్ మంత్రి యర్రబెల్లి దయాకర్‌రావుతో పాటు పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు పాల్గొని సర్పంచ్‌లకు అవార్డులు అందించారు.

విత్తన దుకాణాల్లో అధికారుల తనిఖీ


తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి సీతారాంరెడ్డి

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు గ్రామంలో మండల వ్యవసాయాధికారి నారెడ్డి సీతారాంరెడ్డి ఆధ్వర్యాన టాస్క్‌ఫోర్స్ అధికారులు గురువారం విత్తన దుకాణాల్లో తనిఖీలు చేపట్టారు. ఈ మేరకు స్టాక్ రిజిస్టర్లు, బిల్‌బుక్స్, సీడ్ లైసెన్స్, ఇన్‌వాయిస్, సోర్స్ ఆఫ్ సప్‌లైను పరిశీలించడంతో పాటు విత్తన ప్యాకెట్లపై ఉన్న క్యూ ఆర్ కోడ్ ద్వారా నాణ్యతను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏఓ సీతారాంరెడ్డి మాట్లాడుతూ.. డీలర్లు తప్పనిసరిగా విత్తనాల విక్రయాలకు సంబంధించిన బిల్లులు రైతులకు ఇవ్వాలని, బిల్లుపై డీలర్ సంతకం, రైతు సంతకం ఉండాలని తెలిపారు. విత్తనాల స్టాక్‌ను ఏ రోజుకు ఆ రోజు రాయాలని, జీఓటీ ఉన్న విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ లంకా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అఖండ జ్యోతి వేడుకలు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 7వ డివిజన్ టేకులపల్లిలో నిర్వహించిన శ్రీ అఖిలాండకోటి అఖండ జ్యోతి 116వ వేడుకలు గురువారం ముగిశాయి. కొతావరపు సుబ్రహ్మణ్యం స్వగృహంలో గత 49 రోజుల పాటు ప్రతి రోజు ఏడుగురికి తక్కువ కాకుండా పారాయణం బాబా నిబంధన ప్రకారం పూజలు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

పాఠ్య పుస్తకాల పంపిణీ


పాఠ్య పుస్తకాలు ఇస్తున్న కార్పొరేటర్, హెచ్‌ఎం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 14 డివిజన్ జెడ్పీఎస్ఎస్(గొల్లగూడెం) వెలుగుమట్ల హైస్కూల్‌లో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు గురువారం కార్పొరేటర్ కూరాకుల వల్లరాజు, ఎస్‌ఎంసీ చైర్‌పర్సన్ నాగలక్ష్మి, హెచ్‌ఎం శైలజలు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ జానీమియా, షేక్ షరీఫ్, మందనపు రవి, షేక్ దస్తగిరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

18న మృత్యుపత్రం నాటిక ప్రదర్శన

ఖమ్మంగాంధీచౌక్: నెల నెలా వెన్నెల కార్యక్రమంలో భాగంగా ఈ నెల 18వ తేదీన ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సాయంత్రం 6 గంటలకు ‘మృత్యుపత్రం’నాటిక ప్రదర్శన ఉంటుందని అమరజీవి అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్‌రావు, అన్నాబత్తుల సుబ్రహ్మణ్యకుమార్‌లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. చిలకలూరిపేటకు చెందిన మద్దుకూరి ఆర్ట్స్ క్రియేషన్స్ కళాకారులు నాటికను ప్రదర్శించడంతోపాటు రాయల్ డ్యాన్స్ అకాడమీ కూచిపూడి నృత్యాలయంబృందంచే నృత్య ప్రదర్శనలు ఉంటాయని పేర్కొన్నారు.

రూ.50 కోసం ఘర్షణ..

ఖమ్మంరూరల్: మండలంలోని వెంకటగిరి క్రాస్‌కు చెందిన మహేష్‌పై అదే గ్రామానికి చెందిన డి.ఏసోబు దాడి చేయగా గాయలయ్యాయి. మహేష్ సోదరుడు సత్రం గురువారం తాపీ పని కోసం పొన్నేకల్ వెళ్లగా, అక్కడ రూ.50 తేడా రావడంతో ఏసోబుతో ఘర్షణ జరిగింది. దీంతో కోపోద్రిక్తుడైన ఏసోబు సత్రంపైకి వెళ్తుండగా మహేష్ అడ్డురావడంతో కంటికి గాయమైంది. ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వెంకటకృష్ణ తెలిపారు.

ఇండ్ల స్థలాల కోసం 19న ధర్నా..


మాట్లాడుతున్న నున్నా నాగేశ్వరరావు

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం నియోజకవర్గంలో అర్హులందరికీ ఇంటి స్థలాలు, ఖాళీ స్థలాలు ఉన్నవారు ఇల్లు కట్టుకునేందుకు రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 19న ఖమ్మం అర్బన్ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. గురువారం సుందరయ్య భవనంలో జరిగిన సీపీఎం ఖమ్మం టూ టౌన్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత తొమ్మిదిన్నర ఏళ్ల కాలంలో అర్హత కలిగిన వారు ఖమ్మం నియోజకవర్గంలో వేలాది మంది పేదలు ఉన్నా.. కేవలం 2,100 డబుల్ బెడ్రూం ఇళ్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. ఇప్పుడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యాన అర్హులందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంటి స్థలాలు, డబుల్ బెడ్రూం ఇళ్ల సమస్యలపై సోమవారం జరిగే ధర్నాలో పేదలు పాల్గొని ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, మచ్చా సూర్యం, భుక్యా ఉపేంద్ర, సీహెచ్.భద్రం, కుమారి, శెట్టి రవీంద్ర, పామర్తి వాసు, మల్లికార్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12 రకాల నిత్యావసరాల కోసం..


సమావేశంలో మాట్లాడుతున్న ప్రదీప్

ఖమ్మంమయూరిసెంటర్: పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో సామాన్యులు సరుకులు కొనలేపోతున్నారని, ప్రభుత్వాలు రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులతో పాటు 10కేజీల బియ్యం ఇవ్వాలని పీవైఎల్, పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు కేఎస్ ప్రదీప్, సీహెచ్.శిరోమణిలు డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ నెల 19వ తేదీన రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసరాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయం ఎదుట ధర్నా చేయనున్నామని, ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ, పీవైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు టి.ఝాన్సీ, ఎన్‌వీ.రాకేష్, ఉపాధ్యక్షులు మంగతాయి, భరత్, ప్రేమ్ సింగ్, ధరణి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భట్టి జన్మదిన వేడుకలు


పండ్లు పంపిణీ చేశాక వృద్ధుడితో మాట్లాడుతున్న దుర్గాప్రసాద్, జావీద్ తదితరులు

ఖమ్మం సహకారనగర్/నేలకొండపల్లి/కూసుమంచి: సీఎల్పీ నేత, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క పుట్టిన రోజు వేడుకలను గురువారం మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు యడ్లపల్లి సంతోష్, సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కిలారి అనీల్ ఆధ్వర్యాన ఖమ్మం నగరంలోని ఎన్నెస్పీ క్యాంప్‌లోని జీవన సంధ్య వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, నాయకులు పుచ్చకాయల వీరభద్రం, మొక్కా శేఖర్ గౌడ్, సయ్యద్ ముజాహిదీన్ హుసేన్, సైదులు, మద్ది వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే నేలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ సేవాదళ్ పాలేరు డివిజన్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యాన ఎంపీటీసీలు రేగూరి వాసవి, బొడ్డు బొందయ్య కేక్ కట్ చేసిన అనంతరం ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెర్రిపోతుల సత్యనారాయణ, సైదారెడ్డి, శేఖర్, సూరేపల్లి రవి, యాతాకుల శ్రీనాథ్, మాగం సైదులు, యడవల్లి నాగరాజు, పి.అజయ్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు. కూసుమంచి మండల కేంద్రంలో పార్టీ నాయకుడు పెంద్ర అంజయ్య ఆధ్వర్యాన కేక్ కట్ చేసి పలువురుకి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు బదావత్ నరేష్, మాదవరెడ్డి, గుగులోత్ లచ్చానాయక్, ఎన్‌ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి బానాత్ హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి


కలెక్టర్ వినతిపత్రం ఇస్తున్న ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: ఆర్యవైశ్యులకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ సంఘం ప్రతినిధులు గురువారం కలెక్టర్ వీ.పీ.గౌతమ్‌కు వినతిపత్రం సమర్పించారు. అధ్యక్షుడు వనమా వేణుగోపాల్‌రావు ఆధ్వర్యాన ప్రతినిధులు కలెక్టర్‌ను కలిసి మాట్లాడారు. ఖమ్మం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయ చైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వరరావు, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు చిన్ని కృష్ణారావుతో పాటు మిట్టపల్లి సత్యంబాబు, చారుగుండ్ల వెంకట లక్ష్మీనర్సింహారావు, వనమా కిరణ్‌కుమార్, వెంపటి జగదీష్, కుంచం కృష్ణారావు, విన్నమూరి వెంకటసుబ్బారావు, సముద్రాల వెంకటరమణ, గోళ్ల రాధాకృష్ణ, కొణతం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం


విరాళం అందిస్తున్న ఉపేందర్ దంపతులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 4వ డివిజన్‌లోని కైకొండాయిగూడెం క్రాస్‌రోడ్డులోని శ్రీ అంకమ్మ, శ్రీ మహాలక్ష్మమ్మ, శ్రీ మద్దిరావమ్మ అమ్మవార్ల దేవాలయ పునర్నిర్మాణానికి మేడబోయన ఉపేందర్,రాధిక దంపతులు రూ.10,016లను గురువారం ఆలయ కమిటీ చైర్మన్ కొమ్ము భాస్కర్, కార్యదర్శి సూరంశెట్టి నరసింహారావు, కోశాధికారి గుండోజి రామాచారిలకు అందించారు. ఈ కార్యక్రమంలో చిలుకూరి కోటి తదితరులు పాల్గొన్నారు.

నేటితరం కవులకు శ్రీశ్రీ స్ఫూర్తిదాయకం


మాట్లాడుతున్న వికాస వేదిక సంస్థ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: నేటితరం కవులకు శ్రీశ్రీ(శ్రీరంగం శ్రీనివాసరావు)స్ఫూర్తిదాయకమని వికాస వేదిక సాహిత్య సంస్థ ప్రతినిధులు అన్నారు. గురువారం శ్రీశ్రీ వర్ధంతి సందర్భంగా నగరంలోని ఆయన విగ్రహం వద్ద వికాస వేదిక సాహిత్య సంస్థ ఆధ్వర్యాన నివాళులర్పించాక మాట్లాడారు. సాహిత్యంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన మహనీయుడు శ్రీశ్రీ అన్నారు. వికాస వేదిక సంస్థ ప్రతినిధులు లెనిన్ శ్రీనివాస్, బి.సత్యనారాయణ, మలిశెట్టి కృష్ణమూర్తి, రెంటాల చిన్న హుస్సేన్, రేళ్ల శ్రీను, గుమ్మడి పుల్లయ్య, గడిసు రాజశేఖర్, తిరునగరి శ్రీనివాసరావు, సంధ్య తదితరులు పాల్గొన్నారు.



అటెన్షన్ ప్లీజ్

పారిశుద్ధ్యం.. అధ్వానం!



ఖమ్మం జనరల్ ఆస్పత్రికి వైద్య సేవలు, పారిశుద్ధ్య నిర్వహణలో అవార్డులు సొంతం చేసుకొని గతంలో మంచి పేరుంది. కానీ కొంత కాలంగా పారిశుద్ధ్య నిర్వహణ లోపంతో ఆస్పత్రిలోని పలు వార్డులు అధ్వానంగా తయారయ్యాయి. పారిశుద్ధ్య నిర్వహణను ఓ ఏజెన్సీకి అప్పగించడంతో వారు పట్టించుకోకపోవడంతో ఇదిగో ఇలా చెత్త పేరుకుపోయి, డ్రెయినేజీ వ్యవస్థ స్తంభించి లీకులతో మురికినీరు బయటకు ప్రవహిస్తూ దుర్గంధం వెదజల్లుతోంది. ఫలితంగా దోమలు వృద్ధి చెంది ఆస్పత్రికి వచ్చిన బాధితులను మరింత అనారోగ్యం పాలు చేస్తున్నాయి. ఇప్పటికైనా పారిశుద్ధ్య సిబ్బంది చెత్త పేరుకుపోకుండా చూడాలని, డ్రెయినేజీ వ్యవస్థను గాడిలో పెట్టాలని ఆస్పత్రికి వచ్చే బాధితులు కోరుతున్నారు.

- ఖమ్మం వైద్యవిభాగం